క్లుప్తంగా

చీరల అలంకరణలో ఉప్పలమ్మ అమ్మవారు



జనగామ: శ్రావణ మాసం మూడో ఆదివారం పురస్కరించుకుని పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియా ఉప్పలమ్మ ఆలయంలో అమ్మవారు చీరల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, భక్తులు శోభ, అనంతరెడ్డి, ఓరుగంటి ఆంజనేయులు, గట్టు దామోదర్, శ్రీనివాసులు, లింగయ్య, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, మార్గం రవి, శ్రీనివాస్, వంశీ, మధు పాల్గొన్నారు.

'పోచంపల్లి'ని కలిసిన నాయకులు



బచ్చన్నపేట: మండల కేంద్రంలో జరుగుతున్న పలువురి వివాహాలకు హాజరైన ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం పలువురు నాయకులు కలిశారు. ఈ నియోజకవర్గానికి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేగా రావాలని కోరారు. మల్లవరం అరవింద్‌రెడ్డి, గుర్రపు బాల్‌రాజు, కొండి వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మద్దికుంట రాధ, మేకల రాజు, శివరాత్రి రాజనర్సు, దస్తగిరి, ప్రతాప్‌రెడ్డి, అజీమ్ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం యూత్ అధ్యక్షుడిగా అశోక్

లింగాలఘణపురం: పద్మశాలీ సంఘం వడిచర్ల గ్రామ యూత్ అధ్యక్షుడిగా చిటుకుల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్, కార్యదర్శిగా వంగ రమేష్, కోశాధికారిగా గుండు పాండు, సభ్యులుగా భాస్కర్, యాకన్న, నరేష్, నవీన్, రాజు, భాస్కర్, నవీన్‌లను ఎన్నుకున్నారు.

అంగన్ వాడీ సబ్ సెంటర్ మరమ్మతు పనులు ప్రారంభం



చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటలో ఆదివారం అంగన్‌వాడీ సబ్ సెంటర్ మరమ్మతు పనులను ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుంచి రూ. 3 లక్షలు మంజూరు కాగా మరమ్మతు పనులను చేపట్టినట్లు తెలిపారు. సర్పంచ్ కందుల రఘుపతి, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, వార్డు మెంబర్లు మంతెనప లవన్‌కుమార్, రత్నాకర్, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బరాబరి శోభ కుటుంబ సభ్యులకు సిద్దేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ చల్ల సురేందర్‌రెడ్డి క్వింటా బియ్యం అందజేశారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు జంగిలి స్వామి, బత్తిని రాజలింగం, ఆరేళ్ల భాస్కర్, చల్ల రమేష్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, బలరాం, నర్సింహులు, శ్రీధర్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేస్తాం

తొర్రూరు: పాలకుర్తిలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని నియోజకవర్గ నాయకులు బోగ భాస్కర్, ల్యాబ్ వెంకన్న అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. టీడీపీని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, నియోజకవర్గానికి బాధ్యున్ని కేటాయిస్తే పార్టీ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని మండలాలకు అధ్యక్షులను నియమించేందుకు జిల్లా నాయకులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, బైన బిక్షపతి, గణపురం ఎల్లయ్య, గుగులోతు రమేష్, బాషబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి



నర్మెట: ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకన్న



జఫర్‌గఢ్: ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

నర్మెట: 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదుచేసుకోవాలని తహసీల్దార్ మున్ననూరి వెంకన్న తెలిపారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. ఓటరు కార్డులో సవరణలకు, కొత్త ఓటరు నమోదుకు ఈనెల 19 వరకు అవకాశమున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఆర్‌ఐ సాయిబాబు, బీఎల్ ఓలు చిర్ర వెంకట్ రెడ్డి, శ్యామల, శ్వేత, చంద్రకళ తదితరులు ఉన్నారు.

జఫర్‌గఢ్: 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జి), మగ్దుంతండా, హిమ్మత్‌నగర్‌లో చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను తహసీల్దార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో విలువ ఉందన్నారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఓటరు లిస్టులో పేరు నమోదు కాని వారు వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్‌ఐ అనిల్ బాబుతో పాటు ఆయా గ్రామాల బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ

జనగామ రూరల్: ప్రధాని నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా ఆదివారం మండలంలోని శామీర్‌పేటలో మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు బండారు తిరుపతి ఆధ్వర్యంలో మట్టి సేకరణ చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల కోసం దేశంలో అన్ని రాష్ట్రాల్లో మట్టిని సేకరించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక రైలు మార్గం ద్వారా దేశ రాజధాని ఢిల్లీకి మట్టిని పంపిచనున్నట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల స్తూపం నిర్మాణానికి ఈ మట్టిని వినియోగిస్తారని తెలిపారు. నాయకులు ఉడుగుల రమేష్, నటరాజ్, భాస్కర్, జితేందర్, రవి, మధు, దయాకర్, అశోక్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

వైభవంగా పోచమ్మ బోనాలు



బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోచమ్మకు బోనాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం వేళ మహిళలు సామూహికంగా బోనాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

సెలవును రద్దుచేయాలి

నర్మెట: వల్మిడి సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లాలోని పాఠశాలలకు ప్రకటించిన సెలవును తక్షణమే రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం డిమాండ్ చేశారు. మండలంలోని మల్కపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకోసం పనిచేయాల్సిన అధికారులు సీఎం కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉందన్న నెపంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు సెలవు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారులు పునరాలోచన చేసి అవసరమైతే వల్మిడి చుట్టుప్రక్కల గ్రామాల పాఠశాలలకు సెలవు ప్రకటించాలని అన్నారు. ఏఐడీఎస్‌ఓ జిల్లా నాయకులు రాంసింగ్, అనిల్ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు యాకన్న, హుస్సేన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్మ భిక్షం

దివ్యాంగులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



సర్వే నిర్వహిస్తున్న సీపీఎం బృందం



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న గృహలక్ష్మి పథకం ద్వారా దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య, గుడిసెల కమిటీ శాఖ కార్యదర్శి తాటికాయల రేణుక డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాగరం క్రాస్ రోడ్డు వద్ద దివ్యాంగుల మోడల్ కాలనీల్లో ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల కాలనీ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. సరైన ఇళ్లు లేక దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందించాలన్నారు. రోడ్డు, వీధిలైట్ల సౌకర్యం కల్పించాలన్నారు. కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, రజిత, అనిత, కవిత, అకోజు రజిత అలువమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచండి

బచ్చన్నపేట: గోపాల్‌నగర్‌లోని 174 సర్వేనంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గోపాల్‌నగర్‌లోని 174 సర్వేనంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పూర్తి నివేదికను అధికారులు పంపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు పర్వతం నర్సింహులు, బాల్‌రాజు, మల్లయ్య, యాదగిరి, లక్ష్మీపతి, పెంటయ్య, ,యాదగిరి, కృష్ణయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 'దళితబంధు' అందజేయాలి

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన దళిత బంధు పథకం పారదర్శకంగా ఎంపిక చేసి అర్హులకు అందజేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ తెలంగాణ స్టేట్ మెంబర్ తాళ్లపల్లి వెంకన్న ,ఎమ్మార్పీఎస్ నాయకుడు ఏసు పాదం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దళిత యువతకు ఉద్యోగాల కల్పన విస్మరిస్తున్న ప్రభుత్వం ఉపాధి కల్పన కోసం చేపడుతున్న దళిత బంధు పథకాన్ని డెమోగా రాజకీయ కోణంలో లోపాయికారిగా అమలు చేయకుండా మంత్రి దయాకర్‌రావు అర్హులైన పేదలకు అందజేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నర్మెట: ఆర్థికసాయం అందజేస్తున్న కొమ్మూరి



నర్మెట: మచ్చుపహాడ్‌లో..



చిల్పూరు: పరామర్శిస్తున్న శ్రీధర్‌రావు

నర్మెట: మండలంలోని హన్మంతాపూర్‌కు చెందిన ఇరుగు సిద్ది మల్లయ్య (69) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఆదివారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. జిల్లా యూత్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, మోటె శ్రీను, కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

మచ్చుపహాడ్‌లో..

మచ్చుపహాడ్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూనె వెంకటయ్య (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా సర్పంచ్ రామిని శిరాజ్ గుప్తా, ఎంపీపీ తేజావత్ గోవర్దన్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. గౌస్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, ఉప సర్పంచ్ రాజు, వేల్పుల రాజు తదితరులు బాధిత కుటంబాన్ని పరామర్శించారు. అలాగే జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, కొమురవెళ్లి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, హన్మంతాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ రాజుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య, నర్మెట యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ పరామర్శించారు.



బచ్చన్నపేట: ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బొట్టు రాజు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, చేరాలు, రమేష్, ఆనందం, అశోక్‌పాల్, వేల్పుల గట్టయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, బొక్కయ్య, గుర్రం యాదగిరి, కుంచాల సంపత్‌రాజు తదితరులు ఉన్నారు.

మన్‌సాన్‌పల్లిలో..

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్త కోటూరు ప్రభాకర్ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఆదివారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఈ ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎంపీటీసీ లతశ్రీ, సర్పంచ్ పంజాల తార, నాయకులు శ్రీధర్, తిరుపతి, గీస ప్రకాష్, రవీందర్‌రెడ్డి, మైసయ్య, రాజు, యాదగిరి, సందీప్, శ్రీనివాస్, కనుకయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నర్మెట: మండలంలోని మల్కపేటలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా లకావత్ రామన్, ఉపాధ్యక్షుడిగా కృష్ణకిరణ్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ తిరుపతి, కోశాధికారిగా లకావత్ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నర్మెట, మల్కపేట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, లకావత్ లాలూ నాయక్, ఉపసర్పంచ్ బాల్‌సింగ్, మండల నాయకులు మోహన్, రమేష్, మాజీసర్పంచ్ అంజయ్య, సిద్దులు, రాజ్‌కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన గ్రామ కమిటీ

ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించాలి

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను బీసీలకు కేటాయించాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బండకింది సింగరయ్యగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువ జనాభా ఉన్న బీసీలను వదిలి ఎవరెవరికో టికెట్లను ఇస్తున్నారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని, లేని ఎడల ఈ ప్రాంతంలోని బీసీలు ఏకమై సత్తా ఏమిటో చూపుతామన్నారు. నాయకులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు వృక్ష సంపదను సృష్టించాలి



మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు

హన్మకొండ: మానవాళి మనుగడకు వృక్ష సంపదను సృష్టించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌వీ, టీజీఏ నాయకులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాల కుమ్మరి పరశురాములు, నయీం, మోటె చిరంజీవి, బైరపాక ప్రశాంత్, గండికోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్, పస్తం అనిల్, ప్రభుదాసు, ఎజాస్, హుస్సేన్, మహేష్, అనిల్, పవన్, కూచన సునీల్, సాయిరాం పాల్గొన్నారు.

బదిలీల్లో పారదర్శకత పాటించాలి



మడికొండ: బదిలీలు, పదోన్నతుల్లో అన్ని వర్గాల ఉపాధ్యాయులకు న్యాయం చేకూరేలా పారదర్శకత పాటించేలా ప్రభుత్వానికి విన్నవించాలని పీఆర్టీయూ తెలంగాణ నాయకులు కోరారు. ఈమేరకు పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పర్వతి సత్యనారాయణకు సూచించారు. నగరానికి ఆదివారం వచ్చిన సత్యనారాయణను రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, రావులకార్ వెంకటేష్, తాడిచర్ల రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు దివ్యాంగ ఉపాధ్యాయులకు 40శాతం ఉన్నవారికి బదిలీల్లో అవకాశం కల్పించాలని, 70శాతం పైన వైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. అందుకోసం ప్రభుత్వంతో చర్చించి, కాలం చెల్లిన నిబంధనలు పక్కన పెట్టేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

బచ్చన్నపేట: మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రభోద సమితి, హిందూ జ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్‌శ్రేష్ఠి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్. జావీద్, సంతోష్, గోపీ పాల్గొన్నారు.



నిరుపేద పిల్లలకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కాజీపేట రూరల్: సమాజంలో నిరుపేద పిల్లల పట్ల సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఓరుగల్లు మేత్రాసనం పీఠాధిపతి, ఖమ్మం పాలనాధికారి బిషప్ ఉడుముల బాల ప్రశంసించారు. ఈమేరకు కాజీపేట ఫాతిమానగర్‌లోని సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో గ్యాగ్ సంస్థ సహకారంతో క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.17.25 లక్షల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి రెడ్డి, ప్రభాకర్, కోశాధికారి చిన్నప్ప, జాయింట్ సెక్రెటరీ కనకస్వామి, సీతఈఓ సరిత, సొసైటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, సుగుణ జ్యోతి, సత్యప్రకాష్, సదానందం, విజయ్, రవి, రాజేందర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న ఉడుముల బాల

సమాజ మార్పు చిత్రాలతో సాధ్యం

తొర్రూరు: సమాజ మార్పు సినిమాలతో సాధ్యమని ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు అన్నారు. స్థానికుడు పాలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శారద మూవీ మేకర్స్ 10రోజులుగా తెరకెక్కిస్తున్న ఓ చిత్ర షూటింగ్ ఆదివారం డివిజన్ కేంద్రంలో కొనసాగింది. ఈషూటింగ్‌ను ఉషా దయాకర్‌రావు సందర్శించి చిత్ర యూనిట్‌ను అభినందించారు. చిత్ర దర్శకుడు నాగ్ అద్దంకి పర్యవేక్షణలో హీరో రాజ్యం, హీరోయిన్ కాజల్ కిరణ్, ఇతర నటీనటులపై సన్నివేశాలు చిత్రీకరించారు. కుటుంబ విలువలు, మానవ సంబంధాలు పెంపొందించే చిత్రాలు మరెన్నో రావాలని ఉషా దయాకర్‌రావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ఏఎంసీ చైర్‌పర్సన్ శాంత, చిత్ర బృందం పాల్గొన్నారు.



చిత్ర బృందంతో ఉషా దయాకర్‌రావు

మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



ఉపేంద్రశర్మను సన్మానిస్తున్న రజకులు

హన్మకొండ చౌరస్తా: రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం భూమి పూజ చేశారు. హనుమకొండ ములుగు రోడ్డులోని మత్స్యశాఖ కార్యాలయం వెనుక స్థలంలో నిర్వహించిన భూమి పూజకు తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, కుల పెద్దలు సాంబరాజు దశరథం, రాచర్ల కనుకయ్య, చీకటి రాజు, వీరస్వామి, రాజు, భిక్షపతి, సురేష్ పాల్గొన్నారు.

భక్తిభావం కలిగి ఉండాలి



పెద్దవంగర: ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని సర్పంచ్ కేతిరెడ్డి దీపికారెడ్డి, తొర్రూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి రావాలని కోరుతూ సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను పంపిణీ చేశారు. వేడుకను చూసేందుకు ప్రజలంతా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పసులేటి వెంట్రామయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య, మాజీ సర్పంచ్ సాయిలు పాల్గొన్నారు.